

2లో

నారా దేవాన్ష్ పుట్టిన రోజు సంధర్భంగా అంగన్వాడీ కేంద్రం కు టీవీ బహుకరణ

RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
మార్చి : 22 శనివారం సంపుటి : 29 సంచిక : 68

# టీడీపీ లోకి వైసిపి సర్పంచ్

- స్వాగతించిన ఎమ్మెల్యే కందుల
- సచివాలయ భవనం ప్రారంభం





అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 21):

మండలం లోని పెద్ద నాగులవరం పంచాయితీ గ్రామ సచివాలయాన్ని శుక్రవారం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద నాగులవరం గ్రామ సర్పంచ్ ఓర్సు వీరబాబు,ఆరుగురు వార్డు మెంబర్లు శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారిని ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిబద్ధత కలిగిన వారిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానిస్తున్నామని, తెలుగుదేశం పార్టీ పట్ల కమిట్మెంట్ ఉన్నవారు ఎవరైనా పార్టీ లో చేరవచ్చు అని అన్నారు. పెద్ద నాగులవరం సర్పంచ్, వార్డ్ మెంబర్లు తెలుగుదేశం పార్టీలోకి రావడం సంతోషం అని తద్వారా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్,పంచాయతి రాజ్ ఏ ఈ మోహన్ రాజు, పంచాయతి కార్యదర్శి రేవతి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి రామానుజుల రెడ్డి, నీటి సంఘం అధ్యక్షులు దగ్గుల శ్రీనివాస్ రెడ్డి, మొద్దు వెంకట రెడ్డి, గోగిరెడ్డి సుబ్బారెడ్డి, చాగంటి సుబ్బారెడ్డి, మట్టం వెంకటేశ్వర్లు, గ్రామ సర్పంచ్ వీరబాబు, తమ్మిశెట్టి శ్రీనివాసులు, ఆవులయ్య, లక్ష్మణ్, కాశయ్య తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటాను

# అధైర్య పడవద్దు

- ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 21):

నియోజకవర్గం లోని ప్రతి ఒక్కరికి తాను అండగా ఉంటానని ఏ ఒక్కరు అధైర్య పడవలసిన పరిస్థితి లేదని ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. పట్టణానికి చెందిన మస్తాన్ వలి అనారోగ్యంతో బాధపడి చికిత్స పొందు తుండగా శుక్రవారం ఆయన బాధితున్ని పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీశారు. తాను ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటానని 2లో

# ఘనంగా ప్రారంభమైన ఏ1 గ్లోబల్ మహొత్సవ వేడుకలు



- క్రికెట్ పోటీలను ప్రారంభించిన కాలెజి చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 21):

స్థానిక ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాలలో గ్లోబల్ మహొత్సవ టెక్నో కల్చరల్ స్పోర్ట్స్ మీట్ 2025 వేడుకలు శుక్రవారం ఘనంగా ప్రారంభ మయ్యాయి. ఈ సందర్భంగా కళాశాలలో ఒంగోలుకు చెందిన క్విస్ ఇంజనీరింగ్ కళాశాల,మార్కాపురం పట్టణానికి చెందిన ఇందిరా ఇంజనీరింగ్ కళాశాల మధ్య, అలాగే ప్రకాశం ఇంజనీరింగ్ కళాశాల, మార్కాపురం పట్టణానికి చెందిన జార్జి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల మధ్య క్రికెట్ పోటీలు ఉత్సహ పూరితమైన వాతావరణంలో జరిగాయి. ముందుగా ఈ పోటీలను ఏవన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ డాక్టర్ మీర్జా షంషేర్ అలీబేగ్ బ్యాటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షంషేర్ అలీబేగ్ మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న పోటీ ప్రపంచంలో క్రీడలు కూడా ఎంతో అవసరమని అన్నారు. ఆటలు ఆడడం ద్వారా మానసిక ఒత్తిడిని జయించడమే గాక ఆరోగ్యంగా జీవించేందుకు, 2లో

## నారా దేవాన్ష్ పుట్టిన రోజు సంధర్భంగా అంగన్వాడీ కేంద్రం కు టీవీ బహుకరణ

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 21): పట్టణంలోని 18 బ్లాక్ లో గల అంగన్వాడి పాఠశాలలో దైవశ్రీ సిందే శివాజీ స్వామీజీ 20,000 రూపాయలు విలువ చేసే టీవీ ని మార్కాపురం టిడిపి నాయకులు కందుల వేణుగోపాల్ రెడ్డి చేతుల మీదుగా బహుకరించారు. ఈ సందర్భంగా కందుల వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ దేవాన్ష్ ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని దేవుడిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని ఆయన అన్నారు. టీవీ ని అందచేసిన శివాజీ స్వామి మరెన్నో సేవా కార్యక్రమాల్లో ముందు ముందు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు షేక్ ఖలీద్, షేక్ మహమ్మద్ అలీ, అంగన్వాడి కార్యకర్త రేణుక తదితరులు పాల్గొన్నారు.

## అండగా ఉంటాను అధైర్య పడవద్దు

మొదటి పేజి తరువాయి ...

ఏ సమస్య వచ్చిన తనకు ప్రత్యక్షంగా తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి, జడ్పిటిసి చేదురి విజయభాస్కర్, కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి,జబి ఉల్లా, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన ఏ1 గ్లోబల్ మహోత్సవ వేడుకలు

మొదటి పేజి తరువాయి ...

మానసికంగా పరిణితి చెందేందుకు దోహద పడతాయని అన్నారు. గెలుపోటములను స్పోర్టీవ్ గా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపు నిచ్చారు. ఈ పోటీల్లో జార్జి కాలేజీ పై ప్రకాశం ఇంజనీరింగ్ విద్యార్థులు 29 పరుగుల తేడాతో విజయం సాధించారు. ఈ ఆట లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా ఆసిఫ్, బెస్ట్ బౌలర్గా అంకమ్మరావు నిలిచారు. ఇందిరా ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులపై ఒంగోలుకు చెందిన క్విజ్ కళాశాల విద్యార్థులు 52 పరుగుల తేడాతో విజయం సాధించారు. బెస్ట్ బ్యాట్స్మెన్, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రెండు అఖిల్ , బెస్ట్ బౌలర్ గా వర్ధన్ నిలిచారు. ఈ కార్యక్రమంలో ఏ వన్ గ్లోబల్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మీర్జా మసూద్ మహమ్మద్ అలీబెగ్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి హెచ్ శ్రీధర్, ఎస్ కె మహమ్మద్ రఫీ తదితరులు పాల్గొన్నారు.









## శ్రీ లక్ష్మీ చెన్నకేశవ పెయింట్ షాపును ప్రారంభించిన డాక్టర్ కనకదుర్గ



అగ్నిన్యూస్,మార్కాపురం(మార్చి21): పట్టణంలోని శ్రావణి హాస్పిటల్ ఎదురుగా బీవీ రెడ్డి నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ పెయింట్స్ షాపును వైఎస్ఆర్సిపి ఇంటెలెక్చువల్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ, శ్రావణి హాస్పిటల్ అధినేత్రి డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ ఏషియన్ పెయింట్స్ గుర్తింపు పొందిన కంపెనీ అని పశ్చిమ ప్రాంతంలో ఇటువంటి షాపును హోల్సేల్ కు అందించడం అభినందనీయమని అన్నారు. అలాగే వ్యాపారం దినదినాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మావద్ద హోల్సేల్ ధరలకే పెయింట్స్ అమ్మబడును అని షాపు యజమాని బీవీ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ డాక్టర్ శైలజా రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలతో బిజెపి నాయకుల సమావేశం



అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 21): స్థానిక ఎల్ఐసి సెంటర్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా మహిళల కోసం ఏర్పాటుచేసిన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రాం లో భాగంగా కుట్టు శిక్షణ, బ్యూటీ పార్లర్ శిక్షణ కేంద్రాన్ని మార్కాపురం బిజెపి నాయకులు సందర్శించారు.కేంద్ర, రాష్ట్ర ఎన్ డి ఏ ప్రభుత్వాలు మహిళలకు అందిస్తున్నటువంటి పథకాలను వివరించి వారి సమస్యలను తెలుసుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకొని మహిళలందరూ అభివృద్ధి చెందాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు, కె.రాజ శ్రీకాంత్, పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, మర్రిపూడి రామకృష్ణ, జి సతీష్,గురుమూర్తి, కరీం భాష ట్రైనింగ్ ప్రోగ్రామ్ శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy



## వెలుగొండ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే కందుల

- బండలాగుడు పోటీలు ప్రారంభం



అగ్ని న్యూస్,కొనకనమిట్ల (మార్చి 21): మండలం లోని గార్లదిన్నె గ్రామ సమీపంలో ఉన్న వెలిగొండ లో కొలువై ఉన్న శ్రీ అలివేలు మంగ సమేత వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం అక్కడ జరుగుతున్న ఒంగోలు వృషభ రాజుల ప్రదర్శనను కాసేపు తిలకించారు. అనంతరం ఎడ్ల పోటీలో పాల్గొంటున్న జతకు పూజలు నిర్వహించి కాసేపు ఎడ్ల ప్రదర్శనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు వక్కలగడ్డ మల్లికార్జున, మొద్దు వెంకటరెడ్డి, కాశి రెడ్డి,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అంగన్వాడి కార్యకర్తలకు 2 వ రోజు కొనసాగిన శిక్షణా కార్యక్రమం



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 21): అంగన్వాడి కార్యకర్తలకు పోషన్ బి పడాయి బి శిక్షణా కార్యక్రమం రెండవ రోజు పట్టణంలోని అంబేద్కర్ నగర్ లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల నందు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఎం పద్మావతి మాట్లాడుతూ పోషణ బి గ్రోత్ మానీటరింగ్ (0నుండి 6సంవత్సరాల పిల్లల పెరుగుదల పర్యవేక్షణ ) గురుంచి ,పిల్లల్లో వెస్టెడ్, అండర్ వేయిట్ , యం ఏ యం, ఎస్ ఏ యం, పిల్లల గురుంచి ,తీసుకోవలసిన జాగ్రత్తలు, పోషకారం గురుంచి తెలియజేశారు. అంతే కాకుండా పిల్లలను బరువులు ఎత్తులు ఎలా తీయాలి ,బరువులు తీసేటపుడు వెయిట్ మిషన్ కార్యకర్త కు తన నుదుటి కి ఎదురుగా ఉండాలి అనే విషయాలు తెలిపారు. సివియర్ మాల్ న్యూట్రిషన్ పిల్లలను ఎన్ ఆర్ సి కి పంపించటం వలన పిల్లలో సంభవించే మరణాలను తగ్గించవచ్చు అనే విషయాలను వివరించారు.మాల్ న్యూట్రి షన్ లోపం తగ్గించుకోవటానికి తీసుకోవలసిన పోషకాహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు కే వెంకటసుబ్బమ్మ, ఎన్ శివలక్ష్మి, హైమావతి, బి కుమారి, ఐటిసి పదం జిల్లా కోఆర్డినేటర్ ఎస్ వెంకట్రావు అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

# దాహపు కేకలు... ఒక వైపు..!











నీటి సమస్య తీర్చమని వేడుకుంటున్న ఎస్టీ మహిళ

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 21): మండలం లోని పెద్ద నాగులవరం గ్రామంలో నీటి ట్యాంకులు లీకులతో దర్శనమిస్తున్నాయి ? మంచినీళ్లు లేక గ్రామాలు ఎన్నో ఉన్నాయి... కానీ ఆ గ్రామంలో నీళ్లు వస్తున్నాయి కాని వాటిని అదుపు చేసేవారు లేరు..... వాటర్ ట్యాంక్ లు లీకులతో, పాచితో అపరిశుభ్రంగా దర్శన మిస్తున్నాయి.. వీటి గురించి అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరూ పట్టించుకోలేదు. ప్రతి శుక్రవారం వైద్య సిబ్బంది గ్రామంలో వైద్య సేవలు చేస్తారు. కానీ వారికీ కాలువలు, పాచితో వున్న నీళ్ల ట్యాంకులు కనపడటం లేదు..... వచ్చామా? వెళ్ళామా? అనే రీతిలో వ్యవహారిస్తున్నారు. అదే గ్రామంలో చెంచు కాలనీలో జల జీవన్ మిషన్ కింద వాటర్ పైప్లైన్ వేశారు. అయితే అక్కడ నీళ్లు మాత్రం రావు. అక్కడ నివసించే గిరిజనులు కిలోమీటర్ దూరం నడుచుకుంటూ వెళ్తూ నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. పేరుకేమో పైప్ లైన్.... నీళ్లు మాత్రం రావు. మా చెంచు కాలనీ వైపు చూసే నాధుడే లేదు అని చెంచు గిరిజన వాసులు వాపోతున్నారు. పట్టణానికి కూత వేటు దూరంలోవున్నా ఆ గ్రామంలోకి వెళ్లాలంటే ముందు చెంచు కాలనీ ఉంటుంది ఏ అధికారి అయినా ప్రజాప్రతినిధులైన వెళ్లి అడిగే నాధుడే లేడు.వాళ్ల సమస్యలను అడిగి తెలుసుకున్న పాపాన పోలేదు.వాళ్లకు సరైన వసతులు లేవు. ఇప్పటికైనా ఆ గ్రామాన్ని ఆ గిరిజనలు ఉండే గూడాన్ని అధికారులు సందర్శించి వారికి న్యాయం చేస్తారని అక్కడ ఉండే గిరిజనులు వేడుకొంటున్నారు.




## ఎరువుల వినియోగం పై అవగాహన అవసరం

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 21): వ్యవసాయ సబ్ డివిజన్ పరిధిలో ఉన్న రైతులు, వ్యవసాయ సిబ్బంది, ఎపిసిఎన్ఎఫ్, ఐకేపీ సిబ్బందికి సహాయ వ్యవసాయ సంచాలకులు, ఎర్రగొండపాలెం వారి ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రం-3 నందు భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు కె నీరజ మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులకు వివరించడం జరిగినది. అదేవిధంగా భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడినట్లయితే భూసారాన్ని పెంచి ఖర్చులు తగ్గించుకోవచ్చని వివరించారు. అలాగే దోర్నాల మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ మాట్లాడుతూ భూసార పరీక్షలు తీసే విధానం, తీసిన తర్వాత వాటిని ల్యాబ్ కి పంపేటప్పుడు ఏమేమి సమాచారం పంపించవలెను వివరించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ ఏవో యస్ కాంచన మాట్లాడుతూ అన్ని పంటల్లో చేపట్టాల్సిన ఎరువులు యాజమాన్యం గురించి క్లుప్తంగా వివరించడం జరిగినది అలాగే రసాయనిక ఎరువుల తగ్గించి, సేంద్రియ ఎరువులు వాడటం వలన భూసారాన్ని పెంపొందించవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం సబ్ డివిజన్ వ్యవసాయ అధికారులు కె.వి శేషారెడ్డి,డి జవహర్ లాల్ ల్ నాయక్, నిర్మలా దేవి , వ్యవసాయ విస్తరణ అధికారులు, గ్రామ వ్యవసాయ సహాయకులు, ఏపీసీఎన్ఎఫ్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

## 23న ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా పరీక్ష



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(మార్చి21):పట్టణంలో 23వ తేదిన జరిగే ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలకు వయోజన విద్య పరీక్ష నిర్వహిస్తున్నట్లు వెలుగు ఏరియా కో ఆర్డినేటర్ దానం తెలిపారు.శు క్రవారం యర్రగొండపాలెం పట్టణంలో వెలుగు కార్యాలయంలో ఎస్ఐఓఎస్ పరీక్ష సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా దానం మాట్లాడుతూ సిబ్బందికి ఎన్ఐఓఎస్ పరీక్షపై అవగాహన నిర్వహించనున్నట్లు తెలిపారు.క్వచ్చన్ పేపర్లను, పరీక్షకు సంబంధించిన పత్రాలను ఐదు మండలాల బాధ్యులకు అందజేశారు.పరీక్షను పకడ్బందీగా నిర్వహించా లన్నారు.ఇచ్చిన సమయంలోపే వయోజనుల చేత పరీక్ష రాయించాలన్నారు.పరీక్ష కేంద్రాలను ప్రాజెక్టు అధికారులు తనిఖీలు నిర్వహిస్తారని తెలిపారు. ఇప్పటి నుంచే పరీక్ష నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వయోజన విద్య మార్కాపురం అసిస్టెంట్ ప్రాజెక్టు అధికారి దేవరకొండ కృష్ణ,ఐదు మండలాల ఏపిఎంలు పి శ్రీనివాసరావు,ఎన్ వెంకటయ్య,ఎం వెంకయ్య, ఎడ్వర్డ్,ఆర్ కృపమ్మ, భూషయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్త మృతి కి నివాళులర్పించిన ఎమ్మెల్యే తాటిపర్తి



అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 21): మండలం లోని వీరభద్రపురం గ్రామంలో వైఎస్ఆర్సిపి కార్యకర్త మృతి చెందడంతో ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ నివాళులర్పించారు. శుక్రవారం వీరభద్రాపురం గ్రామానికి హాజరై మృతి చెందిన దొరడ్ల చిన్న పిచ్చయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటానని ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెలిపారు కార్యక్రమంలో ఆయనతో పాటు మండల కన్వీనర్ ఏకుల ముసలారెడ్డి,కొప్పర్తి చిన్న ఓబులరెడ్డి తదితరులు ఉన్నారు.

## నాలుగు నెలలుగా నీరు లేక ఇబ్బంది పడుతున్న ప్రజలు



### - పట్టించుకోని అధికారులు





అగ్ని న్యూస్,తర్లుపాడు (మార్చి 21): మండలం లోని సీత నాగులవరం గ్రామంలో గల ఇందిరమ్మ కాలనీ లో రెడ్డి బజార్ లో నాలుగు నెలలుగా నీరు రాక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.ఆ వీధిలో గల నీటి బోరు కాలిపోయి నాలుగు నెలలు అవుతున్నా అధికారులు పట్టించుకోలేదని ప్రజలు తెలిపారు. మోటారు కాలిపోవడంతో పశువులకు నీటి ఇబ్బంది అధికంగా ఉండి మోసుకోలేక ప్రజలు అల్లాడిపోతున్నారని తెలిపారు. ఇందిరమ్మ కాలనిలో నాలుగు నెలలుగా నీరు లేక అవస్థలు పడుతున్న పట్టించుకున్న దాఖలాలు లేవని నీరు లేక నీళ్ల ట్యాంక్ బోసి పోయి కనపడుతుందని తెలిపారు. రెడ్డి బజార్ లో గల మోటార్ కాలిపోయి ఆరు నెలలు అయిన అధికారులు చెప్పినప్పటికి పట్టించుకున్న వారు లేరని ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి మోటారు ఏర్పాటు చేసి నీరు వచ్చేల చెయ్యాలని ప్రజలు కోరుతున్నారు.

## మా ప్రాంతానికి రోడ్డు కావాలి - పాములపల్లె వాసుల వినతి



అగ్నిన్యూస్,గిద్దలూరు(మార్చి21):గిద్దలూరు నగర పంచాయతీ పరిధిలో గల గిద్దలూరు నుంచి పాములపల్లి కు వెళ్లే మార్గంలో రోడ్డు మార్గం సరిగా లేక ఆ ప్రాంత ప్రజలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు.గతంలో ఇక్కడ తారు రోడ్డు నిర్మించినా తారు రోడ్డు మొత్తం కంకర తేలినది. 15 సంవత్సరాల కిందట ఇక్కడ రోడ్డు నిర్మించారని ప్రస్తుతం రోడ్డు లేకపోవడం వలన పాములపల్లి నుంచి గిద్దలూరు రావాలంటే తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నామని నగర పంచాయతీకి మా ప్రాంతం నుంచి అన్ని రకాల పన్నులు కూడా చెల్లిస్తున్నామని ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి మా ప్రాంతానికి వెళ్లే మార్గంలో సిమెంట్ రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుచున్నారు.

అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు పుణ్యఫలం - ఎమ్మెల్యే తాటిపర్తి




అగ్ని న్యూస్,యర్రగొండపాలెం(మార్చి 21):రంజాన్ మాసం ముస్లీం సోదరులకు ఎంతో భక్తి పూర్వకమైన పవిత్రమయిన పండుగని,అందరూ ముస్లిం సోదరులకు అల్లా ఆశీస్సులతో రంజాన్ ఫలాలు అందాలని వైయస్సార్ సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు.రంజాన్ ఉపవాస దీక్షల సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ముస్లీం సోదరులందరికి షాధీఖానాలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలతో కలిసి ప్రత్యేక దువా కార్యక్రమంలో పాల్గోన్నారు. ఆయన మాట్లాడుతు నాకు ఇష్టమైన పండుగ రంజాన్ అని,తనకు చిన్ననాటి నుండి ముస్లీం సోదరులే తోడునీడగా ఉంటారని అన్నారు. పవిత్ర గ్రంధమైన ఖురాన్ అవతరించిన నెల ముస్లీం సోదరుల జీవితాలలో అత్యంతంగా ప్రభావం చూపుతుందని అన్నారు. రంజాన్ మాసంలో ఉపవాసదీక్ష చేయడంతొ పాటు జకాత్ ,సదకా,ఫిత్రా లాంటి నియమ సిద్దాంతాలతొ పేదవాని ఆకలి తీర్చే ప్రయత్నం మానవత విలువలకు నిలువుటద్దమని అన్నారు. యర్రగోండపాలెం నియోజకవర్గ ముస్లిం సోదరులు నన్ను ఎంతగానో ఆదరించి అక్కున చేర్చుకున్నారని వారి అభిమానం వెలకట్టలేదని అన్నారు. జగనన్న ప్రభుత్వంలో ముస్లీంలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు.ఈ కార్యక్రమంలో అయిదు మండలాల నాయకులు కార్యకర్తలు ముస్లీం సోదరులు భారిగా పాల్గొన్నారు.



# సాంకేతిక పరిజ్ఞానం సక్రమ వినియోగం ఉద్యోగ సాధనలో కీలకం

అగ్ని న్యూస్,మార్కాపురం (మార్చి 21): పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే కేవలం కష్టపడడం మాత్రమే కాకుండా సరైన మార్గ నిర్దేశం స్పష్టమైన ప్రణాళికతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వనరుల సక్రమ వినియోగం కూడా తోడవ్వాలని అప్పుడు విజయం తప్పక సాధ్యమని మాండ్ రూస్ అకాడమీ స్టేట్ కోఆర్డినేటర్ కె వేణుబాబు అన్నారు. స్థానిక శ్రీ సాధన డిగ్రీ కళాశాలలో పోటీ పరీక్షలపై పరీక్షలలో విజయం సాధించడం ఎలా అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కే వేణు బాబు మాట్లాడుతూ పోటీ పరీక్షల్లో విజయం సాధించాలంటే ఎక్కడో దూరంగా ఉన్న కోచింగ్ సెంటర్లకు వ్యయ ప్రయాసలకోర్చి వెళ్లాల్సిన అవసరం లేదని జాతీయస్థాయి రాష్ట్రస్థాయి విద్యా నిపుణులు ఆన్లైన్ వేదికల ద్వారా అందుబాటులో ఉన్నారని, వారి మార్గదర్శనాన్ని అనుసరిస్తూ పటిష్ట ప్రణాళికను పాటించగలిగితే ఇంట్లో కూర్చునే విజయం సాధించవచ్చునని అన్నారు. పోటీ పరీక్షలలో అతి ముఖ్యమైన అంశం ఎక్కువ ప్రాక్టీస్ టెస్టులు రాయడం అని ఆన్లైన్ వేదికల ద్వారా ప్రతిరోజు కనీసం ఒక పరీక్ష రాసేటట్లుగా మనం సరైన ఆన్లైన్ వేదికలను ఎంచుకుంటే మన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించు కుంటూ మరింత సమర్థవంతంగా సంసిద్ధం అవ్వచ్చని తెలియజేశారు. కళాశాల సాక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ మాట్లాడుతూ విద్యాభ్యాసం పూర్తి కాగానే ఉద్యోగం సాధిస్తే మన ఆర్థిక పరిస్థితులు మెరుగు పడడమే కాక మెరుగైన ఆత్మవిశ్వాసంతో మరింత ఉన్నత లక్ష్యాలు సాధించే దిశగా ప్రేరణ అవుతుందని ఎంతోమంది గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలు పరిశీలిస్తే ఈ విషయం అర్థం అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ పి శ్రీధర్ కుమార్, సాక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం శేషు కుమార్, ప్లేస్మెంట్ కోఆర్డినేటర్ కే పవన్ కుమార్ కళాశాల అకాడమిక్ ఇన్చార్జి డాక్టర్ పి ఆర్ కే ప్రసాద్, స్టేట్ కోఆర్డినేటర్ కె వేణుబాబు ను కళాశాల యాజమాన్యం ఘనంగా సత్కరించారు.

# ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు అప్పారి వెంకటస్వామికి ఘన నివాళులు




అగ్నిన్యూస్,గిద్దలూరు(మార్చి21):ఉపాధ్యాయ ఉద్యమ నాయకులు అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి గిద్దలూరు డివిజన్ యు టి ఎఫ్ నాయకులు సభ్యులుపూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా గిద్దలూరు డివిజన్ పరిధి లోని గిద్దలూరు, రాచర్ల, కొమరోలు మండలాలు సంయుక్తంగా గిద్దలూరు యుటిఎఫ్ ఆఫీసు నందు నిర్వహించిన సమావేశానికి డాక్టర్ మొర్రి.పిచ్చయ్య అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి యం. సత్యనారాయణ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మొర్రి పిచ్చయ్య మాట్లాడుతూ అప్పారి వెంకటస్వామి యుటిఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి 25 సంవత్సరాలపాటు పని చేశారన్నారు. ఉపాధ్యాయ లోకానికి విస్తృతమైన సేవలు అందించారని,యూటీఎఫ్ సంఘ బలోపేతానికి అవిరామ కృషి చేశారని, తన 14 సంవత్సరాలసర్వీస్ ను కూడా వదులుకొని సంఘానికి విస్తృతమైన సేవలు అందించిన గొప్ప ఉద్యమ నాయకుడని అన్నారు. ఉపాధ్యాయులకు డైరీలు, జీవోల ప్రచురణ పుస్తకాలు,10. తరగతి విద్యార్థులకు ముఖ్యమైన స్టడీ మెటీరియల్స్ తయారు చేయించే కార్యక్రమాలల్లో క్రియాశీలకంగా పాల్గొన్నారన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సంక్షేమడైరెక్టర్ వేమయ్య, గిద్దలూరు మండల ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లు, రాచర్ల మండల ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి, యూటీఎఫ్ నాయకులు జయ చంద్రారెడ్డి, ట్రెజరర్ సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజి ఎమ్మెల్యే 'అన్నా'



అగ్ని న్యూస్,కంభం (మార్చి 21): ముస్లిం సోదరుల పవిత్ర రంజాన్ ఉపవాసాల నేపథ్యంలో కంభం పట్టణంలో మాజి జడ్పిటిసీ సభ్యులు సయ్యద్ జాకీర్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఇఫ్తార్ విందు'లో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే,మార్కాపురం వైకాపా సమన్వయకర్త అన్నా రాంబాబు పాల్గొన్నారు.ఉపవాస ప్రార్ధనలు ఫలించి సమాజానికి మంచి జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ముస్లిం పెద్దలు, ఆర్యవైశ్య సంఘం నాయకులు రావూరి జనార్ధన్ పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో: అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## తిరుమలశెట్టి వీరయ్య ని పరామర్శించిన మాజి ఎమ్మెల్యే అన్నా



అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 21): పట్టణానికి చెందిన ప్రముఖ కాపు నాయకులు,జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుమలశెట్టి వీరయ్య ఇటీవల అనారోగ్యానికి గురై హాస్పిటల్ లో చికిత్స పొందారు.అనంతరం వారి స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటుండగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజి శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త అన్నా రాంబాబు, శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ డాక్టర్ లు సూచించిన సలహాలు పాటించాలి అని అన్నారు. వీరి వెంట వీరయ్య సోదరుడు, సీనియర్ నాయకుడు తిరుమలశెట్టి రామయ్య, సిపిఐ నాయకులు అందె నాసరయ్య లు కూడా ఉన్నారు.

## బడ్జెట్ ఆమోదించిన నగర పంచాయతీ పాలకవర్గం



అగ్ని న్యూస్,గిద్దలూరు(మార్చి 21): నగర పంచాయతీ కార్యాలయం లో ఛైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య అధ్యక్షతన జరిగిన ప్రత్యేక సమావేశం లో 2025- 26 సంవత్సరము బడ్జెట్ ను ఆమోదించారు. గత సంవత్సరపు బడ్జెట్ ప్రారంభ నిల్వ 14 కోట్ల 70 లక్షల 40 వేలు ఉండగా, 2025-2026 సంవత్సరపు అంచనా ఆదాయం 27 కోట్ల 91 లక్షల 32 వేలు గా నిర్ణయించారు. ఖర్చులు 21 కోటి 32 లక్షల 19 వేలు గా నిర్ధారించి, అందులో నుండి మిగులు ముగింపు నిల్వ 21 కోట్ల 29 లక్షల 46 వేలు నిర్ణయించారు. కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో ఏకగ్రీవంగా బడ్జెట్ ఆమోదించినట్లు ఛైర్మన్ వెంకట సుబ్బయ్య తెలిపారు. సమావేశం లో కమీషనర్ తో పాటు అధికారులు పాల్గొన్నారు.




# గో రక్షణ లక్ష్యంగా యోగి బలరాం పాదయాత్ర



## - శ్రీశైలం వెళుతుండగా సంఘీభావం తెలిపిన బీజేపీ నాయకులు

అగ్ని న్యూస్, మార్కాపురం (మార్చి 21): రాజస్థాన్ కు చెందిన బాల్ యోగి బలరాం జీ, లోక కళ్యాణార్థం గోవులను రక్షించాలని గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని పాదయాత్రగా బయలుదేరి 12 జ్యోతిర్లింగాలను దర్శిస్తూ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు బయలు దేరారు. స్వామి బలరాం శుక్రవారం మార్కాపురం రహదారి మీదుగా శ్రీశైలం వెళుతుండగా బిజెపి నాయకులు బలరాం ని కలిసి వారు చేస్తున్న గో రక్షణ ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు,పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, రాజస్థాన్ గణపతి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్లు సందర్భంగా భద్రతా ఏర్పాట్లను స్వయంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ



- తిరునాళ్లులో దొంగతనాలు, అసాంఘీక కార్యకలాపాలు జరగకుండా కెమెరాలు మరియు డ్రోన్ కెమెరాలతో ప్రత్యేక నిఘా
- దర్శి పోలీస్ స్టేషన్, సర్కిల్ ఆఫీస్ మరియు సబ్ డివిజనల్ పోలీస్ కార్యాలయమును సందర్శించిన జిల్లా ఎస్పీ

అగ్ని న్యూస్,దర్శి (మార్చి 21): దర్శి లోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి తిరునాళ్ల సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ శుక్రవారం అక్కడి భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించినారు. ఆలయ పరిసరాలు, ప్రవేశ మార్గములు, క్యూలైన్లను భద్రతా మరియు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా చూడాలని పోలీసు అధికారులను ఆదేశించారు. దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు కొరకు క్యూ లైన్లు పక్కగా నిర్వహించాలని, ఆలయం లోపల భక్తుల ప్రవేశం, మరల తిరిగి వెళ్లే మార్గాల వద్ద విధులు నిర్వర్తించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.



RK అగ్ని న్యూస్ The Power Of Truth



# అవినీతికి కేరాఫ్ గా మారిన ఎర్రగొండపాలెం..!



- నియోజకవర్గంలో... ప్రతి పనికి అధికారులకు వాటాలు ఇవ్వవలసిందే
- అధికారులు సస్పెన్షన్లకు గురి అవుతున్న మారని అధికారుల పనితీరు
- కేవలం 9 నెలల కాలంలోనే ఈ కార్యక్రమాలు జరిగాయంటూ ప్రజల నుండి విమర్శలు....

అగ్ని న్యూస్,యర్రగొండపాలెం (మార్చి 21): పశ్చిమ ప్రాంతమైన యర్రగొండపాలెం నియోజకవర్గం అవినీతికి కేరాఫ్ అడ్రస్ గా నిలిచింది. ప్రతి పనికి ఒక రేటు కట్టి బాధ్యతలు నిర్వహిస్తున్న అధికారులు తమకు అనుకూల రీతిలో వడుపులు పుచ్చుకుంటున్నారు.అదృష్టం బాగున్నవారు బయట పడుతుంటే, దురదృష్టం వెన్నంటి ఉన్నవాడు సస్పెన్షన్లకు గురి అవుతున్నారు. గడిచిన తొమ్మిది నెలల కాలంలో ఎర్రగొండపాలెం నియోజకవర్గ పూర్తిస్థాయిలో భ్రష్టు పట్టిన మాట మాత్రం వాస్తవం. ఏ కార్యాలయం చూసిన ఏమున్నది గర్వకారణం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అవినీతిమయం అన్న రీతిలో ప్రజలు సైతం చర్చించు కుంటున్నారంటే ఈ నియోజకవర్గంలో అవినీతి ఏ రకంగా తాండవం ఆడుతుందో అర్థం చేసుకోవచ్చు. నియోజక వర్గంలోని ప్రతి రెవెన్యూ కార్యాలయంలో కొందరు పై స్థాయి అధికారులతో పాటు క్రింది స్థాయి ఉద్యోగులు సైతం చివరకు పొజిషన్ సర్టిఫికెట్లకు సైతం లబ్ధిదారులను ఇబ్బందులకు గురి చేసే పరిస్థితి కేవలం ఈ నియోజకవర్గంలో మాత్రమే కనపడుతుంది. ఎర్రగొండపాలెం నియోజకవర్గ కేంద్రంలో తహ సిల్దార్ కార్యాలయంలో ఒక తహసిల్దార్ ముడుపులు పుచ్చుకొని అక్రమ ఆన్లైన్ లను చేపట్టి అతనితో పాటు చిరు ఉద్యోగులు సైతం బలి చేసి ఉన్నారు.. తాను సస్పెన్షన్కు గురి అయిన తర్వాత మండలంలో ఆయన బాధితుల నిత్యం తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శిస్తున్నారంటే ఏమేరా అవినీతి జరిగిందో అర్థం చేసుకోవచ్చు.. ప్రస్తుతం కంటికి కనబడం లేదని ఫోన్లకు సైతం స్పందించడం లేదని బాధితులు వాపోతున్నారు. పనులు చేపడతానని హామీలు ఇచ్చి తమ వద్ద నుండి పెద్ద మొత్తంలో నగదు వసూలు చేశారని ఈ విషయమే జిల్లా స్థాయి అధికారులకు విన్నవించనున్నట్లు బాధితులు అంటున్నారు... అలాగే పుల్లలచెరువు మండలంలో సాక్షాత్ ఒక ఎంపీడీవో చేయని పనులను చేసినట్లుగా నగదు డ్రా చేసుకొని మండల పరువు తీసారని ప్రజలు సైతం విమర్శిస్తున్నారు.. మండలంలో ఎక్కడ చేతి పంపులు లేనిపక్షంలో చేతిపంపులకు సైతం లక్షలాది రూపాయల నిధులు డ్రా చేసిన ఘనత ఆ ఎంపీడీవోకు మాత్రమే దక్కుతుందంటున్నారు. మండలంలోని ఒక గ్రామంలో చప్ట వేసాము అంటూ నిధులను డ్రా చేసిన విషయం మండల ప్రజలకు సైతం విధితమే అన్నారు ముఖ్యంగా ప్రస్తుతం ఉన్న సర్పంచ్ లనుబెదిరించి మరి నిధులను కొల్లగొట్టిన వైనం ఈ మండలంలో మాత్రమే కనపడుతుందన్నారు.అలాగే కొందరు ఎంపీడీవోలు సైతం సచివాలయ ఉద్యోగులను సైతంసెలవులకు ఒక రేటు విధులకు హాజరు కాకుండా ఉండడానికి మరొక రేటు కట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారని నియోజక వర్గంలోని ఉద్యోగుల తో పాటు సామాన్య ప్రజానీకం సైతం ఆరోపిస్తున్నారు.కొందరు అధికారులు అయితే బహిరంగంగానే తాము ఇతర పార్టీల వారికి పనులు చేయమని మీకు పనులైన ఏమైనా కావాలంటే అధికార పార్టీ నాయకుల ఆమోదం తప్పనిసరి అని అంటున్నారంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. పార్టీలకు అతీతంగా పనులు చేయడం రాజకీయ నాయకుల లక్షణం కానీ అలా కాక అధికార పార్టీ అయితే ఒక రేటు ప్రతిపక్ష పార్టీలైతే మరొక రేటు కట్టి కట్టుకొని మరి లంచాలు దిగమింగుతూ కొందరు అధికారులు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే నియోజకవర్గంలో పలువురు అధికారులపై ఏసీబీ ట్రాప్ తో పాటు సస్పెన్షన్లకు గురి అయిన కూడా అధికారుల పనితీరు మాత్రం మారలేదు..జిల్లా ఉన్నతాధికారులైన కూడా ఈ నియోజకవర్గంలో జరుగుతున్న అవినీతిపై ప్రత్యేక దృష్టి సారించకుంటే లంచాధికారుల పనితీరు వలన ప్రస్తుతం కూటమి ప్రభుత్వానికి సైతం దెబ్బతినే అవకాశం ఉంది.. మరి ఉన్నతాధికారులు స్పందిస్తారా లేక నాయకులు సైతం మాకు వాటాలు ఉన్నాయంటూ చేతులెత్తుతారా వేచి చూడాలి.

# సంస్కృతి దీక్ష యజ్ఞం తో పునరాగమనం

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం (మార్చి 21):

పలు సమస్యలతో, ఇబ్బందులతో హిందూ మతం నుండి ఇతర మతాలకు వెళ్లిన వారిని సంస్కృతి దీక్షా యజ్ఞంతో పునరాగమనం చేసి వారికి హిందుత్వాన్ని స్వీకరింప జేశామని విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రకటించారు. శుక్రవారం మండలంలో పలువురు తిరిగి హిందూ ధర్మంలోకి వచ్చారు.త్రిపురాంతకం లో నిర్వహించిన కార్యక్రమంలో 13 కుటుంబాలు తిరిగి హిందూ ధర్మం లోకి వచ్చాయి.ఆకవీడు లో 10కుటుంబాలు తిరిగి హిందూ ధర్మం లోకి వచ్చాయని పరిషత్ నాయకులు తెలిపారు. కార్యక్రమాల్లో విశ్వ హిందు పరిషత్ విభాగ్ కార్యదర్శి యక్కలి కోటేశ్వరరావు, జిల్లా అధ్యక్షుడు వీరారావు, కార్యదర్శి శేషగిరిరావు, కోశాధికారి గురుస్వామి,ధర్మరక్షక్ రమణారెడ్డి, యర్రగొండపాలెం నాయకులు శ్రీనివాస్ రావు, రమణారావు, వెన్నా నాసర్ రెడ్డి,వెంకట రాములు, నాగిరెడ్డి, వీరప్ప నాయుడు తదితరులు పాల్గొన్నారు.








ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)